క్లుప్తంగా

పరీక్ష కేంద్రం తనిఖీ



కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

ఖానాపూర్: పట్టణంలోని ఏఆర్ఎస్ జూనియర్ కళాశాలలో ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాన్ని శనివారం స్క్వాడ్ టీం సభ్యులు ఆనందం, రాజన్న తనిఖీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేశ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

పోషకుల సమావేశం



హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు

సారంగపూర్: మండలంలోని జామ్ సాంఘీక సంక్షేమశాఖ బాలికల గురుకుల విద్యాలయంలో శనివారం ప్రిన్సిపాల్ సంగీత ఆధ్వర్యంలో పోషకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చదువు విషయంలో ప్రతి విద్యార్థిపై శ్రద్ధ చూపుతున్నామని అన్నారు. పదోతరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ వార్షిక పరీక్షల కోసం సన్నద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. పోషకులు సైతం తమ పిల్లలను తరచూ ఇళ్లకు తీసుకెళ్లకుండా ఇక్కడే ఉంచితే వారి భవిష్యత్తు బాగుంటుందని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది, పోషకులు, తదితరులు ఉన్నారు.

‘15న సెలవుదినంగా ప్రకటించాలి’

సారంగపూర్: గిరిజనుల ఆరాధ్యదైవం సేవాలాల్ జయంతి సందర్భంగా ఈనెల 15న సెలవుదినంగా ప్రకటించాలని లంబాడా ఐక్య వేదిక నిర్మల్ జిల్లా ఇన్‌చార్జి ఆడె అంబాజీ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈసారి సేవాలాల్ జయంతి రోజు సెలవుదినంగా ప్రకటించాలని కోరారు.

జిల్లా కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన నూతన కార్యవర్గం

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లాకేంద్రంలోని నాగనాయిపేట్ డబుల్ బెడ్ రూం కాలనీలో శనివారం బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ అనుబంధ బహుజన శ్రామిక మహిళా సంఘం నిర్మల్ జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షురాలిగా చంద్రకళ, ప్రధాన కార్యదర్శిగా సీహెచ్ కళ ఎన్నికైనట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి తెలిపారు. వీరితోపాటు మరో 24 మందిని సభ్యులుగా తీసుకున్నట్లు వివరించారు. నూతన కార్యవర్గం మాట్లాడుతూ మహిళా కార్మికుల సమస్యలపై ఉద్యమిస్తామని తెలిపారు.

స్టడీ మెటీరియల్ అందజేత



నారాయణరెడ్డిని సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

బాసర: మండలంలోని కౌట జెడ్పీ ఉన్నత పాఠశాలలోని పదోతరగతి విద్యార్థులకు రూ.10వేల విలువైన స్టడీ మెటీరియల్‌ను కౌట ప్రాథమిక పాఠశాల హెచ్ఎం బి.నారాయణ రెడ్డి అందజేశారు. వార్షిక పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్ఎం టి.రాజయ్య, ఎస్టీయూ మండలాధ్యక్షుడు రవీందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సాయం



ఆర్థికసాయం అందిస్తున్న సిబ్బంది

లోకేశ్వరం: మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికురాలిగా పని చేసే తోకల లావణ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందింది. శనివారం బాధిత కుటుంబసభ్యులను హెచ్ఎం సుధార్‌సింగ్, ఉపాధ్యాయులు పరామర్శించారు. ఉపాధ్యాయ సిబ్బంది జమ చేసిన రూ.25వేలను లావణ్య భర్తకు మచ్చేందర్‌కు ఆర్థికసాయంగా అందించారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు సురేశ్, ఉపాధ్యాయులు ఉన్నారు.



చించోలిలో కోతుల పునరావాస కేంద్రం



ఖాళీగా కోతుల కోసం ఏర్పాటు చేసిన బోన్లు



ఆపరేషన్ థియేటర్‌లో సిబ్బంది



నిర్మల్‌లో గుంపులుగా తిరుగుతున్న కోతులు

ఖాళీగా కోతుల పునరావాసం

తెలంగాణలోనే తొలిసారిగా సారంగపూర్ మండలం చించోలి గ్రామశివారులో కోతుల సంరక్షణ, పునరావాస కేంద్రం ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పట్టుకున్న వానరాలను ఇక్కడకు తీసుకొచ్చి వాటి సంతతి అరికట్టేందుకు కోతులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేస్తారు. అనంతరం పునరావాసం కల్పించి సమీపంలోని అటవీ ప్రాంతంలో వదిలిపెడతారు. ఇక్కడ పశువైద్యాధికారి, సహాయకులు, ఆపరేషన్ థియేటర్, ప్రయోగశాల, కోతులను ఉంచేందుకు బోనులు ఏర్పాటు చేశారు. కానీ కోతులను పట్టి ఇక్కడకు తీసుకొచ్చేవారు లేకపోవడంతో ఈ పరికరాలు నిరుపయోగంగా మారాయి.

- సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

కరెంట్ కోతలతో వెతలు

- ఉక్కిరిబిక్కిరవుతున్న వినియోగదారులు
- నిత్యకృత్యంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం
- భైంసాలో ఒకే పీటీఆర్‌తో ఇబ్బందులు



అంధకారంలో పులేనగర్ కాలనీ

భైంసాటౌన్: పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం నిత్యకృత్యంగా మారింది. కొన్ని కాలనీల్లో అయితే కరెంట్ పోని రోజు లేదంటే అతిశయోక్తి కాదు. దీనికితోడు ఒకేరోజులో పలుమార్లు కోతలు విధిస్తున్నారు. దీంతో అసలు కరెంట్ ఎప్పుడు ఉంటుందో.. ఎప్పుడు పోతుందో తెలియడం లేదని పట్టణవాసులు పలువురు వాపోతున్నారు. ముందస్తు సమాచారం లేకుండా ఇష్టారీతిన విద్యుత్ సరఫరా నిలిపేస్తుండడంతో అధికారుల తీరుపై వినియోగదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇష్టారీతిన పవర్ కట్లతో కొన్నిసార్లు ఇళ్లలోని ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోతున్నాయని పేర్కొంటున్నారు.

అప్రకటిత కోతలెన్నో...

ఇటీవల భైంసా పట్టణంలో విద్యుత్ కోతలు పెరిగాయి. పలుమార్లు సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల పేరిట ప్రకటిత కోతలు విధిస్తుండగా.. అప్రకటితంగా ఎన్నోసార్లు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారు. విద్యుత్ కోతలు లేని రోజే ఉండడం లేదు. రోజులో కనీసం ఒక్కసారైనా విద్యుత్ బంద్ చేస్తున్నారు. తరచూ కోతలతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. కరెంట్ ఉందని ఏదైనా పని పెట్టుకుంటే, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొంటోంది. కరెంట్ పోయిన ప్రతిసారి అరగంట నుంచి గంట వరకు పునరుద్ధరించడం లేదు. కొన్నిసార్లు అంతకుమించి సమయం కరెంట్ రావడం లేదు.

భైంసా పట్టణంలో రెండు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉండాల్సి ఉండగా.. ఒక పవర్ ట్రాన్స్‌ఫార్మర్(పీటీఆర్) కాలిపోగా ప్రస్తుతం ఒకే పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌పై భారం పడుతోంది. దీంతో తరచుగా విద్యుత్ కోతలు ఏర్పడుతున్నాయి. ఈ విషయమై విద్యుత్ అధికారులను ‘సాక్షి’ప్రశ్నించగా సాంకేతిక కారణాలతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నట్లు పేర్కొంటున్నారు.

రోజూ కరెంట్ పోతోంది..



మా కాలనీలో ప్రతిరోజు కరెంట్ పోతోంది. ఎప్పుడు ఉంటుందో.. ఎప్పుడు పోతుందో తెలియడం లేదు. కరెంట్ పోయిన ప్రతిసారి అర గంట నుంచి గంట వరకు మళ్లీ వస్త లేదు. అధికారులు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలి.

– నరేశ్, పులేనగర్‌వాసి, భైంసా

పోచమ్మ బోనాల పండుగ



ఖానాపూర్ మండలంలోని సుర్జాపూర్ గ్రామంలో ధర్మారపు పోచమ్మ ప్రాణప్రతిష్ఠ ఉత్సవాల్లో భాగంగా శనివారం బోనాల పండుగ నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు పెద్దఎత్తున బోనాలతో ఆలయానికి వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈసందర్భంగా పెద్ద పట్నం వేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. - ఖానాపూర్

విద్యార్థినులకు వైద్యపరీక్షలు



పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

కుభీర్: మండలకేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో శనివారం రాష్ట్రీయ బాల స్వస్థ్య(ఆర్‌బీఎస్‌కే) సిబ్బంది 100 మంది విద్యార్థినులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. రక్తనమూనాలు సేకరించి తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు. ఆర్‌బీఎస్‌కే వైద్యాధికారి అవినాశ్, సంక్షేమాధికారి నాయుడు చిన్నన్న తదితరులు ఉన్నారు.

విద్యార్థులు పట్టుదలతో చదువుకోవాలి



పాఠశాలకు సౌండ్ సిస్టం అందిస్తున్న నరేశ్

లక్ష్మణచాంద: ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని.. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జీఎస్ఎఫ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కడారి నరేశ్ పేర్కొన్నారు. శనివారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు నరేశ్ రూ.16,500 విలువైన సౌండ్ సిస్టంను హెచ్ఎం రాజునాయక్‌కు అందజేశారు. ఆయన మాట్లాడుతూ తాను ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఇంజినీర్‌గా పనిచేస్తున్నానని పేర్కొన్నారు. ప్రతి నెలా 25శాతం జీతాన్ని సర్కారు బడుల్లో మౌలిక వసతుల కల్పనకు అందిస్తున్నట్లు వివరించారు. ఇప్పటివరకు ఉమ్మడి జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు తన వంతు సహకారం అందించినట్లు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరం ఉండి.. ఇంగ్లిష్‌పై పట్టు సాధించాలని సూచించారు. ఈసందర్భంగా నరేశ్‌ను సన్మానించి మెమెంటోలు అందించారు. హెచ్ఎం రాజునాయక్, జీఎస్ఎఫ్ సభ్యులు హంసలత, శ్రీనివాస్, సుధాకర్, ఉపాధ్యాయులు హరిప్రసాద్, అశోక్ పాల్గొన్నారు.

మొక్కలకు నీటిని అందించాలి



బోరిగాంలో నర్సరీ పరిశీలిస్తున్న ఎంపీడీవో

తానూరు: ఉపాధిహామీ పథకం కింద నర్సరీల్లో పెంచుతున్న మొక్కలకు నీటిని అందించి ఎండిపోకుండా చూడాలని ఎంపీడీవో అబ్దుల్ సమ్మద్ అన్నారు. శనివారం మండలంలోని బోరిగాం, బెంబర గ్రామాల్లో నర్సరీలను పరిశీలించారు. పల్లె ప్రకృతివనాలు, సెగ్రిగేషన్ షెడ్లు పరిశీలించారు. తడి పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి సేంద్రియ ఎరువు తయారు చేయాలని పేర్కొన్నారు. బోరిగాం, సింగన్‌గాం, తానూరులోని పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో పరిశీలించారు. సౌకర్యాల కల్పన, సమస్యల గురించి బీఎల్‌వోలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీవో నసీరొద్దీన్, ,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



ఎంఈవోకు వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

సారంగపూర్: ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మికులు శనివారం మండలకేంద్రంలో ఎంఈవో మధుసూదన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు భుక్యా రమేశ్ మాట్లాడుతూ కోడిగుడ్ల పెండింగ్ బిల్లులు, వేతనాలను విడుదల చేయకపోవడంతో అప్పులు చేసి నెట్టుకొస్తున్నామని వాపోయారు. ప్రభుత్వం కోడిగుడ్డుకు కేవలం రూ.5 మాత్రమే చెల్లిస్తుందని బహిరంగ మార్కెట్‌లో కోడిగుడ్డు ధర రూ.7 నుంచి రూ.8 వరకు పలుకుతుంద ని ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్నా.. ప్రభుత్వం మాత్రం తమకు అందించే చార్జీలు పెంచడం లేద ని వాపోయారు. కార్యక్రమంలో పలువురు కార్మికులు ఫర్జానా, లలిత, గంగవ్వ, యమున, భారతి, అక్షర, నూర్జాన్ తదితరులు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలిస్తే యజమానులపై కేసు

కుంటాల: మైనర్లకు వాహనాలిస్తే యజమానులపై కేసులు తప్పవని ఎస్సై సీహెచ్.భాస్కరచారి హెచ్చరించారు. కుంటాలలో శనివారం పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ద్విచక్రవాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులను పోలీస్‌స్టేషన్‌లో కౌన్సిలింగ్ ఇచ్చారు. అతివేగంతో వాహనాలు నడిపితే ప్రమాదాలు జరుగుతాయన్నారు. మైనర్లు వాహనాల జోలికి వెళ్లకుండా చదువుపై దృష్టి సారించాలని సూచించారు. పోలీస్ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పోలింగ్‌స్టేషన్ పరిశీలన



సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీడీవో సుశీల్‌రెడ్డి

మామడ: మండలంలోని పొన్కల్‌లో పోలింగ్‌స్టేషన్‌ను శనివారం ఎంపీడీవో సుశీల్‌రెడ్డి పరిశీలించారు. ఓటర్ జాబితాను పరిశీలించి, స్టేషన్‌లో ర్యాంపు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ గంగాసాగర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి, ఇన్‌చార్జి హెచ్ఎం రవిబాబు ఉన్నారు.

బీజేపీ నాయకుల సంబరాలు



భైంసాలో మిఠాయిలు పంచుకుంటున్న నేతలు



కడెంలో సంబరాల్లో పాల్గొన్న నాయకులు



కుభీర్‌లో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు



ఖానాపూర్‌లో క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

భైంసాటౌన్: ఢిల్లీలో అత్యధికంగా అసెంబ్లీ స్థానాలను బీజేపీ గెలుపొందడంతో పట్టణంలో ఆ పార్టీ నాయకులు శనివారం సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి మిఠాయిలు తినిపించుకున్నారు. పట్టణాధ్యక్షుడు మల్లేశ్వర్, మాజీ కౌన్సిలర్ గౌతం పింగ్లే, నాయకులు పోశెట్టి, అనిల్, గాలి రాజన్న, రాము, ప్రవీణ్, సుష్మారెడ్డి తదితరులున్నారు.

సారంగపూర్: మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రధాన రహదారిపై బీజేపీ నాయకులు సంబురాలు చేసుకున్నారు. బీజేపీ మండలాధ్యక్షుడు నరేశ్, రాంశంకర్‌రెడ్డి, తిరుమలచారి, రాజేశ్వర్, పోతన్న, నాయకులు తదితరులు ఉన్నారు.

కుభీర్: మండలకేంద్రంలోని బస్టాండ్ ఎదుట బీజేపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గంగాధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగాశేఖర్, దత్తాత్రి, గణపతి, లింగన్న, వెంకటస్వామి, నర్సప్ప, సంతోష్, గంగాధర్ ఉన్నారు.

కడెం: మండలకేంద్రంలో బీజేపీ మండలాధ్యక్షుడు కాశవేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. రమణారెడ్డి, కిష్టయ్య, రాజేందర్, తిరుమల్, రాజేశ్, కృష్ణప్రసాద్ తదితరులున్నారు.

ఖానాపూర్: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలు గెలుపొందడంపై ఆ పార్టీ శ్రేణులు ఖానాపూర్‌లో సంబురాలు చేసుకున్నారు. తెలంగాణ చౌక్‌లో బాణసంచా కాల్చి ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అంకం రాజేందర్, ఆకుల శ్రీ నివాస్, కీర్తి మనోజ్, పుప్పాల ఉపేందర్, రవీందర్‌రెడ్డి, గిరి, రమేశ్, భూమన్న, శ్రీనివా స్, రాజేశ్వర్, లింబాద్రి తదితరులు ఉన్నారు.

మామడ: ఢిల్లీలో బీజేపీ అధిక స్థానాల్లో విజయం సాధించడంపై మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు సంబురాలు చేసుకున్నారు. మండలాధ్యక్షుడు రంజిత్‌కుమార్ తదితరులు ఉన్నారు.

నర్సాపూర్(జి): క్షేత్రస్థాయిలో బీజేపీని బలోపేతం చేసి స్థానికసంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని ఆ పార్టీ నాయకులు వి.సత్యనారాయణ గౌడ్ తెలిపారు. బీజేపీ మండలాధ్యక్షుడిగా నియమితులైన బర్కుంట నరేందర్‌ను ఘనంగా సన్మానించారు. రాజేందర్, అర్జున్‌ఠాకూర్, ప్రవీ ణ్, దత్తురాం, రమేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో హోమం

మామడ: మండలంలోని పొన్కల్ గ్రామంలో శనివారం శివాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మంగళ ప్రార్థన, చండీహవనం, రుద్రహవనం పూజలను వేదపండితుల వేదమంత్రోచ్ఛరణల నడుమ జరిపించారు. సోమవారం ప్రతిష్ఠాపన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.

నైతిక విలువలు బోధించాలి

భైంసారూరల్: విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువలు బోధించాలని గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ చైర్మన్ కడారి నరేశ్ అన్నారు. శనివా రం మండలంలోని చుచుంద్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వలంటీర్‌గా పనిచేస్తున్న పద్మకు 10 నెలలకు సంబంధించి రూ.40వేల చెక్కును చైర్మన్ నరేశ్ అందించారు. అనంతరం 20మంది విద్యార్థులకు నోట్‌బుక్‌లు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేశ్, వెంకటేశ్, ఉపాధ్యాయులు గణపతి, పండరి, జి.రాజేశ్వర్, రోహిత్, మహేశ్, రమేశ్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

‘తప్పుల తడకగా సర్వే’

నిర్మల్‌టౌన్: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కులగణన సర్వే తప్పుల తడకగా ఉందని జిల్లా బీసీ రాజ్యాధికార సమితి నాయకులు రాజు అ న్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. బీసీల జనాభా 52శాతం ఉండగా.. తప్పుడు లెక్కలతో దానిని 46.25 శాతం ఉన్నట్లు చూపారని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అన్యాయాన్ని బీసీ సమాజం ఐక్యతతో ఖండించాలని తెలిపారు. ఇందులో నాయకులు ప్రశాంత్, గాండ్ల చిన్నయ్య, కాల అనిల్‌కుమార్ తదితరులు ఉన్నారు.

గుడుంబా పట్టివేత

లక్ష్మణచాంద: మండలంలోని నర్సాపూర్ గ్రా మ సమీపంలో శనివారం గుడుంబా విక్రయిస్తున్న ఓ వ్యక్తిని పట్టుకున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఐదు లీటర్ల గుడుంబాను స్వా ధీనం చేసుకొని అతడిపై కేసు నమోదు చేసిన ట్లు పేర్కొన్నారు. ఇందులో ఎక్సైజ్ ఎస్సై అభిషేక్, సిబ్బంది చంద్రశేఖర్, గౌతమ్, నిరోష, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

భీష్మ ఏకాదశి సంబురాలు



పూలమాలలు వేస్తున్న సభ్యులు

ఖానాపూర్: పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీ గంగపుత్ర సంఘభవనంలో శనివారం భీష్మ ఏకాదశి పండుగ సంబురాలు నిర్వహించారు. ఈసందర్భంగా భీష్ముడి చిత్రపటానికి సంఘం అధ్యక్షుడు పరిమి సురేశ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి వేడుకలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో సభ్యులు రమేశ్, రవి, భీమన్న, బోయిలు, లాలు, విలాస్, నర్సయ్య, నవీన్, రమేష్, సాయన్న తదితరులు ఉన్నారు.

ఆబ్కారీ సీఐకి సన్మానం

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని ఆబ్కారీశాఖ కార్యాలయంలో ఇటీవల బాధ్యతలు చేపట్టిన సీఐ రంగస్వామిని శనివారం గౌడ జన హక్కుల పోరాట సమితి సభ్యులు సన్మానించారు. ఇందులో తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్, జిల్లా అధ్యక్షుడు గోపిగౌడ్, నాయకులు రాజేందర్‌గౌడ్, బాలగౌడ్ తదితరులు ఉన్నారు.